క్లుప్తంగా

నందికొండలో జిల్లా మెగా క్రికెట్ టోర్నమెంట్



పోస్టర్లు విడుదల చేస్తున్న నాయకులు

నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీలో ఈనెల 12నుంచి 18వతేదీ వరకు ఆర్‌కె (రామకృష్ణ) ఆధ్వర్యంలో నిర్వహించే (ఎంసీకేఆర్) ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి యూత్ జిల్లా మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రిమియర్ లీగ్ పోస్టర్‌ను స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు బుధవారం విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడారు. ఈ టోర్నమెంట్‌లో యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఈర్ల రామకృష్ణ, రమావత్ మంగ్తానాయక్, రమేశ్‌జీ, నాయకులు విక్రం, మోహన్‌నాయక్, క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు సైదాచారి, భాస్కర్, శివకుమార్, వర్షిత్, సాయి, శివ సహీద్ తదితరులు పాల్గొన్నారు.

బంగారు మైసమ్మ ఆలయ హుండీ ఆదాయం లెక్కింపు



హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న సిబ్బంది

మిర్యాలగూడ : దామరచర్ల మండలంలోని కల్లెపల్లి గ్రామంలో కొలువైన బంగారు మైసమ్మ తల్లి జాతర ఈనెల 6నుంచి 8వరకు నిర్వహించారు. దీంతో బుధవారం డివిజన్ పరిశీలకుడు రమేష్ పర్యవేక్షణలో ఆలయ హుండీ లెక్కించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ గుజ్జుల కొండారెడ్డి మాట్లాడుతూ.. హుండీ ఆదాయం రూ.4,85,299, టికెట్ల విక్రయం ద్వారా రూ.1,00,970, దున్నపోతుల వేలం ద్వారా రూ.2.9లక్షలు రాగా మొత్తం రూ.8,76,199 ఆదాయం సమకూరినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ భాష్యానాయక్, సర్పంచ్ జనార్దన్‌నాయక్, పాచ్యానాయక్, నెహ్రూనాయక్, వెంకటేశ్వర్లు నాయక్, ఎర్రనాయక్ పాల్గొన్నారు.

ఆలయంలో జిల్లా జడ్జి పూజలు..

మండలంలోని కల్లెపల్లి గ్రామ బంగారు మైసమ్మ ఆలయాన్ని జిల్లా సివిల్ జడ్జి ఎం.నాగరాజు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారులు ఆయనకు ఆలయ విశిష్టతను తెలిపి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట ఈఓ గుజ్జుల కొండారెడ్డి, సర్పంచ్ జనార్దన్‌నాయక్ ఉన్నారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి

పెద్దవూర : విద్యుదాఘాతానికి గురై ఓ ఆవు మృతి చెందింది. ఈ సంఘటన బుధవారం మండలంలోని సంగారం గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన వల్లెం వెంకటనారాయణరెడ్డి తన ఆవులను మేతకోసం పొలాలకు తోలుకుని వెళ్లాడు. గత రెండు రోజుల క్రితం కురిసిన గాలివానతో విద్యుత్ స్తంభాలు కూలి తీగలు వ్యవసాయ పొలాలలో పడిఉన్నాయి. వెంకటనారాయణరెడ్డికి చెందిన ఒక ఆవు మేసుకుంటూ వెళ్లి విద్యుత్ తీగలను తాకడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. విద్యుత్ తీగలు తెగిపడి రెండు రోజులు కావస్తున్నా విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదని, అధికారుల నిర్లక్ష్యంతోనే ఆవు మృతి చెందిందని బాధిత రైతు వాపోయారు. ఆవు విలువ రూ.60వేలు ఉంటుందని పేర్కొన్నారు.

పీవీరావుకు ఘన నివాళి



పీవీ రావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

మిర్యాలగూడ టౌన్ : మాలమహానాడు ఉద్యమనేత పీవీ రావు 74వ జయంతిని పట్టణంలో ఆ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మాడుగుల శ్రీనివాస్, మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొప్పాని నగేష్, జిల్లా మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ అంగరాజు స్వర్ణలత, మండల అధ్యక్షుడు పల్లా వీరయ్య తదితరులున్నారు.

సీపీఆర్‌తో ప్రాణాలు కాపాడొచ్చు



సీపీఆర్‌పై శిక్షణ ఇస్తున్న డాక్టర్ నగేష్

పెద్దవూర : సీపీఆర్‌తో ప్రాణాలను కాపాడుకోవచ్చునని నాగార్జునసాగర్ సర్కిల్ సీఐ భీషన్న అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో పోలీస్ సిబ్బందికి సీపీఆర్‌పై మండల వైద్యాధికారి నగేష్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ భీషన్న మాట్లాడారు. గుండె ఆగిపోయిన వ్యక్తులకు సీపీఆర్ చేయడంతో ప్రాణాలు కాపాడవచ్చని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ పచ్చిపాల పరమేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'పది' ఫలితాల్లో ప్రభుత్వ విద్యార్థుల ప్రతిభ



శిరీష (10) జీపీఏ, హాలియా



శ్రీచందన (10) జీపీఏ, హాలియా

హాలియా : రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదో తరగతి ఫలితాల్లో పట్టణంలో కొనసాగుతున్న నిడమనూరు మండలంలోని తుమ్మడంకు చెందిన మహాత్మా జ్యోతిరావు పూలే ట్రైబల్ బీసీ వెల్ఫేర్ బాలికల పాఠశాలకు చెందిన విద్యార్థినులు అనుముల శిరీష, సపావత్ శ్రీచందన 10 జీపీఏ సాధించారు. యాచారం పాఠశాలకు చెందిన యశ్వంత్ 9.3జీపీఏ సాధించారు. హాలియా ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు పూజిత, అంజలి 9.2జీపీఏ సాధించారు.



పూజ 9.7జీపీఏ తాటికోల్ పాఠశాల

దేవరకొండ : మండలంలోని కొమ్మేపల్లి గిరిజన గురుకుల పాఠశాలకు చెందిన భీంసింగ్ 9.8 జీపీఏ సాధించగా అదే పాఠశాలకు చెందిన జయరాం, శివాజీలు9.5జీపీఏలు సాధించారు. తాటికోల్ జెడ్పీ పాఠశాలకు చెందిన విద్యార్థిని ఎ.పూజ 9.7జీపీఏ సాధించగా దేవరకొండ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన శైలజ 9.3 జీపీఏ సాధించింది. అదేవిధంగా బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి బి.జశ్వంత్ 9.3జీపీఏ సాధించగా లోకేష్ 9జీపీఏ సాధించాడు. స్థానిక మోడల్ పాఠశాలకు చె oదిన నక్క హర్షిత, కె.వేణు 9.7జీపీఏ సాధించారు.

పెద్దవూర మండలంలో 92.9శాతం ఉత్తీర్ణత



రమావత్ పవన్ కళ్యాణ్ (9.8)



సునావత్ నవీన్ (9.8)

పెద్దవూర : పదోతరగతి ఫలితాలలో మండలంలో విద్యార్థులు 92.9శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ లావూరి బాలునాయక్ తెలిపారు. తెలంగాణ గిరిజన గురుకుల బాలుర పాఠశాలకు చెందిన ఆర్.సాయికుమార్ 10 జీపీఏ సాధించగా, ఎన్.నవీన్, ఆర్.పవన్‌కళ్యాణ్, కె.తరుణ్‌లు 9.8 జీపీఏ సాధించారు. 10జీపీఏ సాధించిన అర్.సాయికుమార్‌ను ప్రిన్సిపల్ లక్ష్మీకాంత్‌రెడ్డి, అధ్యాపకులు శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు. మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన ఆర్.సింధు 9.7జీపీఏ సాధించినట్లు తెలిపారు.

నిడమనూరు మండలంలో 99.42శాతం..



అక్షిత (9.8) మోడల్‌స్కూల్

నిడమనూరు : మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు (99.42శాతం) ఉత్తీర్ణులయ్యారు. నిడమనూరు మోడల్‌స్కూల్ విద్యార్థిని సుంకోజు అక్షిత(9.8), కొండోజు ప్రసన్న(9.8), బాలికల గురుకుల పాఠశాలకు చెందిన సీహెచ్ సత్యప్రసన్న(9.8) సాధించారు. మైనార్టీ గురుకుల బాలుర పాఠశాలకు చెందిన రామ్‌చరణ్ తేజ్(9.5), తుమ్మడం జెడ్పీ పాఠశాలకు చెందిన కే.ఆదిలక్ష్మి(9.3), ముకుందాపురం జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన బి.కావేరి(9.3), కేజీబీవీకి చెందిన ఎస్.భవానీ(9.2), ఎర్రబెల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన స్పందన (9.0), ఎం.శైలు(9.0), మౌనిక(9.0) జీపీఏలు సాధించారు.

గుర్రంపోడు మండలంలో 61శాతం ఉత్తీర్ణత



శ్రావ్య (9.7) మోడల్ స్కూల్

గుర్రంపోడు : మండలంలో పదో తరగతి పరీక్షా ఫలితాల్లో విద్యార్థులు 61శాతం ఉత్తీర్ణత సాధించారు. మోడల్ స్కూల్ విద్యార్థిని బొమ్ము శ్రావ్య 9.7గ్రేడు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. ద్వితీయ స్థానంలో మండలంలోని పిట్టలగూడెం జెడ్పీ పాఠశాల విద్యార్థిని పాలడుగు రూతూ (9.2) మార్కులు సాధించింది.

త్రిపురారంలో 93.71శాతం ఉత్తీర్ణత



జ్యోతిలహరి, 9.8 మోడల్ స్కూల్



గణేష్, 9.3 చెన్నాయిపాలెం

త్రిపురారం : పదోతరగతి పరీక్ష ఫలితాల్లో త్రిపురారం మండలం 93.71 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ బాలాజీనాయక్ బుదవారం తెలిపారు. కంపసాగర్ మోడల్‌స్కూల్ విద్యార్థి జ్యోతిలహరి 9.8, పెద్దదేవులపల్లి జెడ్పీ పాఠశాల విద్యార్థులు సౌమ్య 9.7, మహేష్ 9.7, త్రిపురారం జెడ్పీ పాఠశాల విద్యార్థులు పవన్‌కుమార్ 9.3, జ్యోతి 9.2, చెన్నాయిపాలెం జెడ్పీ పాఠశాల విద్యార్థి గణేష్ 9.3, కస్తూ రిబా గాంధీ పాఠశాల విద్యార్థి బిందు 9.2శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

మాడుగులపల్లి మండలంలో 79శాతం

మాడుగులపల్లి : పదో తరగతి ఫలితాల్లో మండలంలో 79శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ బాలాజీనాయక్ బుధవారం తెలిపారు. మాడుగులపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి పి.సాయి 10జీపీఏ సాధించి ప్రతిభ చాటాడు. అదే పాఠశాలకు చెందిన బి.త్రిష 9.5 జీపీఏ సాధించింది.

వందశాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు



కె.స్పందన 9.8 గురుకుల పాఠశాల

మిర్యాలగూడ : దామరచర్ల మండలంలోని గిరిజన గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ పి.శ్రీదేవి తెలిపారు. ఎ.అనూష 10జీపీఏ, కె.స్పందన 9.8 సాధించినట్లు తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదోతరగతి విద్యార్థులు బుధవారం వెలువడిన ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. 85శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్ర కృష్ణకాంత్ తెలిపారు. 9.3జీపీఏ సాధించిన దంతోజు భార్గవాచారిని ఉపాధ్యాయులు అభినందించారు.

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలకు చెందిన పసుపులేటి స్పందన 9.2 జీపీఏ సాధించినట్లు పాఠశాల హెచ్ఎం అబ్బాస్ అలీ బుధవారం తెలిపారు. అదే విధంగా కస్తూరిబా గాంధీ పాఠశాలలో వందశాతం ఫలితాలను సాధించారని ఎస్ఓ పద్మరాణి తెలిపారు.

వేములపల్లిలో 54శాతం ఉత్తీర్ణత



శ్రీవాణి, (9.2) రావులపెంట

వేములపల్లి : పదోతరగతి ఫలితాల్లో మండల వ్యాప్తంగా 54శాతం ఉత్తీర్ణత సాధించారు. రావులపెంట జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన ఆలకుంట్ల శ్రీవాణి 9.2జీపీఏతో మండలంలో ప్రథమ స్థానం సాధించగా కస్తూరిబా పాఠశాలలో వి.మనీషా 8.7జీపీఏతో ద్వితీయ స్థానం, ఆదర్శ పాఠశాలకు చెందిన కె.రుతేష్, బి.లక్ష్మి 8.6జీపీఏలతో తృతీయ స్థానంలో నిలిచారు.



10జీపీఏ విద్యార్థులు హారిక, హర్షవర్ధన్‌లను అభినందిస్తున్న కరెస్పాండెంట్ కట్ట వెంకట్‌రెడ్డి

కొండమల్లేపల్లి : పదోతరగతి పరీక్ష ఫలితాల్లో మండల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. మండల కేంద్రంలోని శ్రీ కృష్ణవేణి ఉన్నత పాఠశాలకు చెందిన ఆర్.హర్షవర్ధన్, పి.హారికలు 10 జీపీఏ సాధించినట్లు పాఠశాల కరెస్పాండెంట్ కట్ట వెంకట్‌రెడ్డి తెలిపారు. కొండమల్లేపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన జి.శృతి 9.8 జీపీఏ, జి.ప్రణతి 9.7జీపీఏ సాధించినట్లు హెచ్ఎం సత్యనారాయణ పేర్కొన్నారు. ఎస్సీ గురుకుల పాఠశాలకు చెందిన ఎం.వి క్టోరియారాణి 9.8జీపీఏ సాధించారు. మైనార్టీ గురుకుల పాఠశాలకు చెందిన ఎండీ.అఖిల్ 9.8, ఎస్టీ గురుకుల పాఠశాలకు చెందిన ఆర్.కోటేశ్వరి 9.7, కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలకు చెందిన లక్ష్మీ ప్రసన్న 9జీపీఏ సాధించారు.

చింతపల్లి మోడల్‌స్కూల్ విద్యార్థి ప్రతిభ



ఆయేషా(9.7) మోడల్‌స్కూల్

చింతపల్లి : తెలంగాణ ప్రభుత్వం బుధవారం వెలువరించిన పదోతరగతి ఫలితాల్లో మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థి అయేషా 9.7జీపీఏ సాధించింది. మండలంలో ఇంగ్లీష్ మీడియం విభాగంలో 94శాతం, తెలుగు మీడియంలో 88శాతం ఉత్తీర్ణత సాధించినట్లు విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు. అలాగే మాల్ వెంకటేశ్వరనగర్‌లోని జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన మునికుంట్ల అర్చన 9.0జీపీఏ సాధించింది.

తిరుమలగిరి మండలంలో..



మాండన్ రోజా (9.3) నేతాపురం

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మండలంలోని నేతాపురం జెడ్పీ పాఠశాలకు చెందిన మాండన్ రోజా 9.3, తిరుమలగిరి జెడ్పీ పాఠశాలకు చెందిన ఎ.చందర్ 9.2, కె. జాహ్నవి 9.2, మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలకు చెందిన మల్లీశ్వరీ 9.0, నాగలక్ష్మి 9.0 జీపీఏ సాధించారు. నేతాపురం పాఠశాల వందశాతం ఉత్తీర్ణత సాధించగా, తిరుమలగిరి, కేజీబీవీ పాఠశాలలు 98శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారి తరి రాము, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

నందికొండలో 4పాఠశాలల్లో వందశాతం ఫలితాలు



ఆరర్ల సహజరెడ్డి 10జీపీఏ

నాగార్జునసాగర్ : తెలంగాణ ప్రభుత్వం బుధవారం ప్రకటించిన 10వతరగతి ఫలితాల్లో నందికొండలో 8పాఠశాలలుండగా నాలుగు పాఠశాలల్లో వందశాతం ఫలితాలు వచ్చాయి. పైలాన్‌కాలనీలోని జెన్‌కో డీఏవీ పాఠశాలలోని విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించగా ఆరర్ల సహజరెడ్డి, నీలకుర్తి సహస్ర, ఉడత నవ్యశ్రీలు 10జీపీఏ సాధించారు. మహాత్మాజ్యోతిబాపూలే తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాలకు చెందిన డి.పూర్ణచందు 10జీపీఏ కృష్ణవేణి హిల్ కాలనీ, అను పైలాన్‌కాలనీ విద్యార్థులు 10జీపీఏ సాధించారు. ప్రభుత్వ ఆదర్శ ఉన్నత పాఠశాలలో తార్స్, తేజశ్రీ, హమీద్‌లు 9.2జీపీఏ సాధించారు. హిల్‌కాలనీ బాలుర ఉన్నత పాఠశాలలో 50శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులుకాగా, బాలికల ఉన్నత పాఠశాలలో 75శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.

డిండిలో మోడల్‌స్కూల్ ముందంజ



ఎస్.సారిక (9.7) డిండి

డిండి : మండల కేంద్రంలోని మోడల్‌స్కూల్ విద్యార్థులు పది ఫలితాల్లో 98.97 శాతం ఉత్తీర్ణత సాధించారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 94.94 శాతం, ప్రభుత్వ జెడ్పీ హెచ్ఎస్ కందుకూర్‌లో 94.94శాతం, కామేపల్లి జెడ్పీ హెచ్ఎస్‌లో 90శాతం మార్కులు సాధించారు. ఆదర్శ పాఠశాలలో ఎస్.సారిక 9.7జీపీఏ, వై.శ్రీవల్లి 9.5జీపీఏ, ఎస్.దీపిక 9.5జీపీఏ, పి.రాకేష్ 9.5జీపీఏ గురుకుల పాఠశాలలో హాసిని 9.3, ప్రణీత 9.3జీపీఏ సాధించి ఆయా పాఠశాల్లో మొదటి స్థానంలో నిలిచారు.

చందంపేటలో 98శాతం ఉత్తీర్ణత

చందంపేట : నేరెడుగొమ్ము మండల కేంద్రంలోని మోడల్‌స్కూల్‌లో బుధవారం వెలువడిన పదోతరగతి పరీక్ష ఫలితాల్లో 98శాతం ఉత్తీర్ణత సాధించినట్లు హెచ్ఎం తెలిపారు. కాగా పాఠశాలకు చెందిన నేనావత్ వంశీ 9.2 జీపీఏ సాధించడంతో ఉపాధ్యాయులు అభినందించారు.

'పది'లో శివానీ స్కూల్ విజయకేతనం



10జీపీఏ సాధించిన విద్యార్థులు

మిర్యాలగూడ టౌన్ : పదోతరగతి పరీక్షల్లో పట్టణంలోని శివానీ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. శివానీ హైస్కూల్‌కు చెందిన కె.ప్రగతి 10జీపీఏ, ఎస్.పావని 10జీపీఏ సాధించారు. అదే విధంగా ఎస్‌కె నవుషిన్ షాహిస్తా, ఎం.అశోక్, ఎస్.అరుణ్‌కు 9.8జీపీఏలు రాగా టి.మోక్షిత్‌రెడ్డి, జి.రామ్‌చరణ్, జి.సుదేశ్న, ఎన్.జయంత్, బి, ముఖేష్‌లకు 9.7జీపీఏ సాధించినట్లు పాఠశాల చైర్మన్ కుందూరు శ్యాంసుందర్‌రెడ్డి, కరస్పాండెంట్ నాగలక్ష్మి, ప్రిన్సిపల్ కె.వెంకట్‌రెడ్డి తెలిపారు. అవంతిపురం బాలుర బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ వందశాతం ఉత్తీర్ణత సాధించింది.

ధాన్యం కొనుగోళ్లలో జాప్యం లేకుండా చర్యలు

● డీసీఓ శ్రీనివాస్

మాడుగులపల్లి : ధాన్యం కొనుగోళ్లలో జాప్యం లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా సహకార అధికారి (డీసీఓ) శ్రీనివాస్ తెలిపారు. మండల కేంద్రంలోని పీఏసీఎస్ కొనుగోలు కేంద్రంలో కొనుగోళ్ల ప్రక్రియను బుధవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రస్తుతం కొనుగోలు కేంద్రంలో 18వేల క్వింటాళ్ల ధాన్యం ఉందని, మరో వారం రోజుల్లో కొనుగోళ్లు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. లారీల కొరత ఉండడంతో అద్దంకి-నార్కట్‌పల్లి రహదారిపై వెళ్లే ఖాళీ లారీలను మిర్యాలగూడ, నల్లగొండ ఆర్టీఓ అధికారుల సహకారంతో కొనుగోలు కేంద్రానికి మళ్లించి లోడింగ్‌కు వినియోగించుకుంటున్నట్లు తెలిపారు.

'మన ఊరు-మన బడి' పనులు వేగవంతం చేయాలి

● డీఈఓ భిక్షపతి

అడవిదేవులపల్లి : మండలంలోని కొత్తనందికొండ గ్రామంలో మనఊరు-మనబడి పథకంలో మంజూరైన ప్రాథమిక పాఠశాల నిర్మాణ పనులను బుధవారం డీఈఓ భిక్షపతి, ఎంఈఓ ఎం.బాలాజీనాయక్‌తో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాల భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, పాఠశాల పునః ప్రారంభం వరకు పనులను పూర్తి చేసి పిల్లలకు ఎలాంటి ఆటంకం కలుగకుండా చూడాలన్నారు. వారి వెంట స్థానిక సర్పంచ్ బాలునాయక్, మండల నోడల్ ఆఫీసర్ ఎండీ అబ్బాస్‌అలీ, పాఠశాల హెచ్‌ఎం నాగానాయక్, శ్రీనివాస్‌రావు, పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులున్నారు.

15నుంచి సీఎం కప్ క్రీడా పోటీలు

పెద్దవూర : మండలంలో ఈనెల 15నుంచి 17వ తేదీ వరకు మూడు రోజుల పాటు సీఎం కప్ 2023 క్రీడా పోటీలునిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కూస్‌రెడ్డి విజయాకుమారి బుధవారం తెలిపారు. ఈ పోటీలను మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించనున్నట్లు, 15నుంచి 36సంవత్సరాల లోపు యువతీ, యువకులు పాల్గొనవచ్చునని తెలిపారు. యువతీ, యువకులకు వేర్వేరుగా అథ్లెటిక్స్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, ఫుట్‌బాల్ విభాగాల్లో పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఈనెల 12లోపు ఎంపీడీఓ కార్యాలయంలో పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మండల కేంద్రంలో ఈనెల 15నుంచి 17వతేదీ వరకు సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఖాజా అస్గర్‌ఆలీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 36సంవత్సరాల వయస్సులోపు గల యువతీ, యువకులు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి గలవారు ఈనెల 12లోగా ఎంపీడీఓ కార్యాలయంలో పేర్లను నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ పోటీలు మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి నిరంతరం కృషి

● ఎమ్మెల్యే రవీంద్రకుమార్



సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : మున్సిపాలిటీ అభివృద్ధికి నిరంతరం తనవంతు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే రవీంద్రకుమార్ తెలిపారు. బుధవారం స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో రూ.10లక్షలతో చేపట్టిన సీసీరోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. పట్టణంలో మౌళిక సదుపాయాల కల్పనకు ఇప్పటికే ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యధికంగా నిధులు కేటాయిస్తుందన్నారు. పట్టణంలో పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా గుర్తించిన సమస్యలను పరిష్కరించాలని ఆయన అధికారులకు సూచించారు. మున్సిపాలిటీని అందరి సహకారంతో ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నర్సింహ, జెడ్పీటీసీలు మారుపాకల అరుణసురేష్‌గౌడ్, కేతావత్ బాలు, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, తస్కీన్‌సుల్తానా, కమిషనర్ వెంకటయ్య, వేముల రాజు, జయప్రకాష్, బొడ్డుపల్లి కృష్ణ, ఇలియాస్, తదితరులున్నారు.

కేంద్రాల్లోని ధాన్యం తరలింపునకు ట్రాక్టర్ల వినియోగం



ధాన్యాన్ని పరిశీలిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ రాములుగౌడ్, బీఆర్‌ఎస్ అధ్యక్షుడు బాబయ్య

మాడుగులపల్లి : కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం ఎగుమతికి లారీల కొరత ఉండడంతో కొనుగోళ్లలో జాప్యం జరగకుండా రవాణాకు ట్రాక్టర్లను వినియోగించుకోనున్నట్లు వేములపల్లి పీఏసీఎస్ చైర్మన్ రాములుగౌడ్ తెలిపారు. బుధవారం మండలంలోని గంద్రవానిగూడెంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బాబయ్యతో కలిసి ఆయన పరిశీలించి మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అకాల వర్షాలు, లారీల కొరత కారణంగా కొనుగోళ్లలో జాప్యంతో రైతులు ఇబ్బంది పడ్డారని, అధికారుల సహకారంతో పరిస్థితిని చక్కదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. అనంతరం సీఈఓ రవీందర్‌రావు ధాన్యం రాశుల్లో తేమశాతాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నిమ్మల నవీన్‌రెడ్డి, సీతారాంరెడ్డి, సురేష్, కట్టా ఆదిరెడ్డి, తెనాలి అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జేపీఎస్‌ల సమస్యలు పరిష్కరించాలి



సమ్మెలో పాల్గొన్న కార్యదర్శులు

దేవరకొండ : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు (జేపీఎస్) మండలంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం కొనసాగుతుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రొబేషనరీ పూర్తైన కార్యదర్శులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. తమకు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. అదే విధంగా అవుట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను జేపీఎస్‌లుగా ప్రమోట్ చేయాలన్నారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం వెంటనే జీఓను విడుదల చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు వెంకటేష్, విజయ్, జైహిందర్, శిరీష, నిరంజన్, రాజశేఖర్, రమేష్, సీలిమ, షాకీర్, లక్ష్మి, రామచంద్రు, రాంబాబు, వేణు, హరి, బాబా, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండాలి

● ఎస్పీ అపూర్వరావు



హాలియా : పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐతో మాట్లాడుతున్న ఎస్పీ అపూర్వరావు



నిడమనూరు : పోలీస్‌స్టేషన్‌లో రికార్డులు పరిశీలిస్తున్న ఎస్పీ అపూర్వరావు

హాలియా/త్రిపురారం : పోలీసు అధికారులు, సిబ్బంది ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వరమే న్యాయం జరిగే విధంగా చూడాలని ఎస్పీ అపూర్వరావు అధికారులను ఆదేశించారు. బుధవారం హాలియా, త్రిపురారం పోలీస్‌స్టేషన్‌లను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్‌లో సిబ్బంది పనితీరు గురించి తెలుసుకొని రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. అధికారులు సిబ్బంది ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా భరోసా కల్పించాలన్నారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో క్రైం రేట్‌ను మరింత తగ్గించేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. కేసులను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా పనిచేయాలన్నారు. వేసవికాలంలో ఎక్కువగా దొంగతనాలు జరిగే అవకాశాలు ఉంటాయని దొంగతనాలు జరగకుండా పగలు, రాత్రి పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. సొసైటీ ఫర్ పబ్లిక్ సేఫ్టీలో భాగంగా ప్రతి గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో, కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రజలకు వ్యాపార సముదాయాల నిర్వాహకులకు అవగాహన కల్పించాలన్నారు. ఆన్‌లైన్ సైబర్ నేరాల పట్ల ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ ప్రచారం చేయాలని ఆదేశించారు. ఆమె వెంట మిర్యాలగూడ డీఎస్పీ వెంకటగిరి, హాలియా సీఐ గాంధీనాయక్, హాలియా ఎస్ఐ క్రాంతికుమార్, త్రిపురారం ఎస్ఐ శోభన్‌బాబు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

నిడమనూరు పోలీస్‌స్టేషన్ తనిఖీ

నిడమనూరు : మండల పోలీస్‌స్టేషన్‌ను ఎస్పీ అపూర్వరావు బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ డీఎస్పీ వెంకటగిరి, హాలియా సీఐ గాంధీనాయక్, నిడమనూరు ఎస్ఐ శోభన్‌బాబు ఉన్నారు.

ఎస్పీని సన్మానించిన మార్కెట్ చైర్మన్

త్రిపురారం : మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను ఎస్పీ అపూర్వరావు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి ఎస్పీని పోలీస్‌స్టేషన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో డీఎస్పీ వెంకటగిరి, హాలియా సీఐ గాంధీనాయక్, ఎస్ఐ శోభన్‌బాబు, ఏఎస్ఐ రామయ్య పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి



కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ నూకల సరళహన్మంతరెడ్డి

మిర్యాలగూడ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండోవిడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ నూకల సరళహన్మంతరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వాటర్‌ట్యాంక్‌తండా గ్రామంలో ఎంపీపీ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. చూపు మందగించిన వారికి కంటి పరీక్షలు నిర్వహించి వెంటనే కళ్లద్దాలు అందజేస్తారని అన్నారు. ఆపరేషన్లు అవసరమైన వారికి సైతం ప్రభుత్వమే ఉచితంగా ఆపరేషన్లను నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ధీరావత్ రాంచంద్‌నాయక్, ఎంపీటీసీ ధనావత్ వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ బుజ్జినన్నునాయక్, నాయకులు మౌలానాయక్, రవినాయక్, దేవోజీనాయక్, రవినాయక్, రాగునాయక్, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా

నల్లగొండ టౌన్ : దళిత బంధు పథకంలో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల పేర్లు కేసీఆర్ బయటపెట్టాలని ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ ఆడెపు నాగార్జున మాదిగ, నియోజకవర్గ ఇన్‌చార్జ్ బకరం శ్రీనివాస్‌మాదిగ డిమాండ్ చేశారు. బుధవారం కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నాలో వారు మాట్లాడారు. దళిత బంధు పథకంలో అవినీతికి పాల్పడుతున్న వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేలపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం బోడ సునీల్ మాదిగ, మేడి శంకర్, కొమిరె స్వామి, మడుపు శ్రీనివాస్, బొజ్జ దేవయ్య, కూరపాటి కమలమ్మ, మోషె, గార్లపాటి ప్రసాద్, నాగరాజు, వెంకన్న , అర్జున్ పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు పనులు కల్పించాలి

కేతేపల్లి : ఉపాధిహామీ పథకంలో గ్రామాల్లో పనులు గుర్తించి కూలీలకు పనులు కల్పించాలని డీఆర్‌డీఓ కాళిందిని అధికారులను ఆదేశించారు. బుధవారం ఉపాధిహామీ పథకం నిర్వహణపై కలెక్టర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు కేతేపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో ఆమె హాజరయ్యారు. అనంతరం అధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. పల్లె ప్రకృతి వనాలతో పాటు, నర్సరీలలో మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జూన్ నాటికి మొక్కలను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఆమె వెంట ఏపీడీ శైలజ, ఎంపీడీఓ రమేష్ దీన్‌దయాల్, ఏపీఓ సురేందర్ తదితరులు ఉన్నారు.



అధికారులకు సూచనలు చేస్తున్న డీఆర్‌డీఓ